

# Criteria 7 - Institutional Values and BestPractices

## Key Indicator - 7.3 Institutional Distinctiveness

***Portray the performance of the Institution in one area distinctive to its priority and thrust within 200 words***

సాక్షి

# ఆదర్శ కళాశాల

- ఐఐటీ, ఎన్ఐటీలో రాణిస్తున్న విద్యార్థులు
- జాతీయ స్థాయి యూనివర్సిటీల్లో సైతం
- ఇటీవల రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రథమ ప్రిన్సిపల్‌గా అవార్డు

**ఆదిలాబాద్‌రూరల్:** గిరిజన విద్యార్థులు వసతి గృహాల్లో, గురుకులాల్లో ఉంటూ పదో తరగతి, ఇంటర్మీడియేట్ వరకు చదివి ఉన్నత చదువులు చదువుకోలేక మధ్యలోనే అనేక మంది మానేస్తున్నారు. దీంతో ప్రభుత్వం 2017–18 విద్యా సంవత్సరంలో రాష్ట్ర వ్యాప్తంగా 22 డిగ్రీ రెసిడెన్షియల్ కళాశాలలను ఏర్పాటు చేసింది. అందులో భాగంగానే జిల్లా కేంద్రంలో తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల (బోథ్)ను ఏర్పాటు చేసింది. ప్రారంభ విద్యా సంవత్సరంలో బీఏ (హెచ్ఈపీ), బీకాం (జనరల్), బీఎస్సీ (ఎంపీసీ), బీజెడ్సీ గ్రూపులతో ప్రవేశాలకు అవకాశం కల్పించింది. 80మంది విద్యార్థులతో ప్రారంభమై ప్రస్తుతం 350మంది ప్రతీ విద్యా సంవత్సరం విద్యను అభ్యసిస్తూ వంద శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రస్థాయిలోనే మొదటిస్థానంలో నిలుస్తోంది.

**జాతీయ స్థాయి యూనివర్సిటీలకు ఎంపిక...**

దేశ వ్యాప్తంగా జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన కేరళ, తమిళనాడు, రాజస్థాన్, పాండిచ్చేరి, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ క్యాంపస్‌ల్లో పీజీలో సీట్లు సాధించి ఆదిలాబాద్ జిల్లా పేరును జాతీయస్థాయిలో నిలుపుతున్నారు ఇక్కడి గిరి విద్యార్థులు. 2017–18 విద్యా సంవత్సరం నుంచి గత విద్యా సంవత్సరం వరకు 40మంది విద్యార్థులు ఆయా రాష్ట్రాలోని విశ్వవిద్యాలయాల్లో వివిధ సబ్జెక్ట్‌ల్లో పీజీ సీట్లు సాధించి ఉన్నత చదువులు చదువుతున్నారు.

**అథ్లెటిక్‌లో మంచి గుర్తింపు..**

గిరిజన డిగ్రీ రెసిడెన్షియల్ కళాశాలలో చదువుతున్న 20మంది విద్యార్థులు అథ్లెటిక్ ఫుట్‌బాల్, వాలీబాల్, తదితర క్రీడల్లో జాతీయ స్థాయిలో సైతం రాణించారు. మరో విద్యార్థి జాతీయ స్థాయి క్రికెట్‌లో సైతం రాణించిన సందర్భాలు ఉన్నాయి.

**ఉద్యోగాల్లో ముందంజలో..**

అక్కడ విద్యాభ్యాసం చేసిన పలువురు విద్యార్థులు వివిధ ఉద్యోగాల్లో రాణిస్తున్నారు. ఫార్మా కంపెనీలో 11మంది, ఆర్మీలో నలుగురు, బీఎస్ఎఫ్‌లో మరో నలుగురు విద్యార్థులు ఉద్యోగాలు సాధించారు. అంతేకాకుండా సాంకేతిక రంగంలో సైతం రాణిస్తున్నారు. వివిధ రంగాల్లో రాణిస్తున్న విద్యార్థులను ఆదర్శంగా తీసుకుని మరికొంత మంది రాణించేలా తీర్చిదిద్దుతున్నారు.

**ఈజిప్టు దేశానికి ఇద్దరు విద్యార్థులు..**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలకు చెందిన జి.సురేందర్, టేకం సాయికిరణ్ అనే ఇద్దరు విద్యార్థులు గత ఏడాదిన్నర కిందట ఈజిప్టు దేశ విద్యా విధానాన్ని అధ్యాయనం చేయడానికి వెళ్లారు. అక్కడి విద్యా విధానంపై 45 రోజుల పాటు అధ్యాయనం చేశారు. వీరికి సంబంధించిన ఖర్చు మొత్తం ప్రభుత్వామే భరించింది.

**ప్రత్యేక శిక్షణ**

ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ప్రతి రోజు మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు అక్కడి అధ్యాపకులు ప్రత్యేక శిక్షణను ఇస్తున్నారు. విద్యార్థుల ఆసక్తికి అనుగుణంగా శిక్షణను ఇవ్వడంతోనే ఆయా రంగాల్లో రాణిస్తున్నారని కళాశాల ప్రిన్సిపల్‌తో పాటు అధ్యాపకులు పేర్కొంటున్నారు.



టేకం సాయికిరణ్‌ను అభినందిస్తున్న అప్పటి ఐటీడీఏ పీవో (ప్రస్తుత నిర్మల్ జిల్లా కలెక్టర్) వరుణ్‌రెడ్డి



ఉత్తమ ప్రిన్సిపల్‌గా అవార్డు అందుకుంటున్న ప్రిన్సిపల్ శ్రీనివాస స్వామి

**బెస్ట్ ప్రిన్సిపల్‌గా అవార్డు..**

కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించడంతో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస స్వామి ఇటీవం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విద్యాశాఖ, హోంశాఖ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, మహమూద్ అలీ చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి ప్రథమ అవార్డును అందుకున్నారు.

**ప్రారంభం నుంచే ఐఐటీ, ఎన్ఐటీలో రాణింపు..**

2017–18 విద్యా సంవత్సరంలో ప్రారంభమైన గిరిజన రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలకు చెందిన గిరిజన విద్యార్థులు వివిధ ఉన్నత కోర్సులకు ఎంపికవుతున్నారు. ప్రారంభ విద్యా సంవత్సరంలోనే ఐదురుగు విద్యార్థులు ఇండియన్ ఆఫ్ టెక్నాలజీ, మరో ఎనిమిది మంది విద్యార్థులు నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ)లో రాణించారు. అలాగే మరికొంత మంది విద్యార్థులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో రాణించారు. దీంతో పాటు ఎంబీఏ, ఎంసీఏలలో సైతం అనేక మంది విద్యార్థులు రాణిస్తున్నారు.



ఎన్ఐటీ, ఎంబీఏ సాధించిన విద్యార్థులతో సెక్రటరీ రొనాల్డ్ రోస్

20/09/2023 | Adilabad(Adilabad District) | Page : 8
Source : https://epaper.sakshi.com/



# Criteria 7 - Institutional Values and BestPractices

నమస్తే తెలంగాణ E-PAPER

## కళాశాలల సంయుక్తంగా అవగాహన ఒప్పందం



ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న ప్రిన్సిపాళ్లు

ఆదిలాబాద్ రూరల్, డిసెంబర్ 4 : ఆదిలాబాద్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్స్ గిరిజన సంక్షేమ డిగ్రీ గురుకుల కళాశాల సంయుక్తంగా అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఐదేళ్ల ఈ ఒప్పందంలో భాగంగా సంయుక్తంగా సెమినార్లు, కార్యశాలలు నిర్వహించనున్నారు. పరిశోధనల్లో సహకారం, సమన్వయం చేసుకోనున్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అచ్చి శ్రీనివాస్ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీప్రసన్న అవగాహన ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. కార్యక్రమంలో జాకీర్ హుస్సేన్, అధ్యాపకులు సంతోష్ కుమార్, రమేశ్, అనిత, జ్యోత్స్న, దయాకర్, తిరుపతి పాల్గొన్నారు.

# అదివాసీ బిడ్డలు ఫారిన్‌పోతున్నరు

**ఆదిలాబాద్ అర్బన్, వెలుగు:**

ప్రభుత్వ గిరిజన సంక్షేమ గురుకులాల్లో చదివే నిరుపేద ఆదివాసీ బిడ్డలకు అరుదైన అవకాశం దక్కింది. చదువుతో పాటు క్రీడల్లో నైపుణ్యాన్ని కనబరుస్తున్న గురుకుల స్టూడెంట్లలో ఉమ్మడి జిల్లా నుంచి నలుగురు విదేశాల్లోని విద్యా స్థితి గతుల అధ్యయనానికి వెళ్లనున్నారు. గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కాలేజీల్లో చదువుతో పాటు వివిధ రంగాల్లో రాణిస్తున్న స్టూడెంట్లు ఇంటర్నేషనల్ ఇంటర్న్‌షిప్ పేరిట వివిధ దేశాలను సందర్శించే కార్యక్రమానికి గురుకుల సంస్థ శ్రీకారం చుట్టింది.

- నలుగురు స్టూడెంట్లకు ఈజిప్ట్, చైనాలో పర్యటించే అవకాశం
- 45 రోజులపాటు అక్కడి స్థితిగతులపై అధ్యయనం

చదువు, స్పోర్ట్స్, కల్చరల్ యాక్టివిటీస్, విజ్ఞానం వంటి అంశాల్లో ప్రతిభ చాటుతున్న స్టూడెంట్లను విదేశాలకు పంపించాలనేది ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం. రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన డిగ్రీ గురుకులాల్లో చదువుతున్న 27 మందిని ఇంటర్వ్యూల ద్వారా విదేశీయాత్రకు ఎంపిక చేయగా ఉమ్మడి జిల్లా నుంచి నలుగురికి







అవకాశం లభించింది. ఆదిలాబాద్‌లోని బోథ్ డిగ్రీ కాలేజీలో బీకామ్ కంప్యూటర్ ఫస్టియర్ చదువుతున్న టేకం సాయికిరణ్, బీఎస్సీ ఎంపీసీ చదువుతున్న కుర్సంగే సురేందర్ ఈజిప్ట్ పర్యటనకు ఎంపికయ్యారు. ఉట్నూర్‌లోని గురుకుల మహిళ డిగ్రీ కాలేజీలో బీఎస్సీ ఎంపీసీ ఫస్టియర్ చదువుతున్న ఆకుల మమతను చైనా దేశానికి ఎంపిక చేశారు. అలాగే ఆసిఫాబాద్ గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కాలేజీలో బీకామ్ కంప్యూటర్ ఫస్టియర్ చదువుతున్న సోన్‌కాంబ్లే పూజ ఈజిప్ట్ లో పర్యటించనున్నారు. వీరంతా జూన్ మొదటి వారంలో ఆయా దేశాల పర్యటనకు వెళ్లనున్నారు.

**ముగ్గురిదీ నిరుపేద కుటుంబమే**

తలమడుగు మండలం కోసాయి గ్రామానికి చెందిన టేకం సాయికిరణ్ అత్యంత వెనుకబడిన కోలాం ఆదివాసీ తెగకు చెందినవాడు. ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండలం రెబ్బెన గ్రామానికి చెందిన కుర్సంగే సురేందర్ గోండు తెగకు చెందిన విద్యార్థి. నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లోని పద్మావతినగర్‌కు చెందిన ఆకుల మమతదీ నిరుపేద కుటుంబమే. సాయికిరణ్, సురేందర్ తల్లిదండ్రులు వ్యవసాయం చేస్తుండగా, మమత తల్లిదండ్రులు కూలి పని చేస్తున్నారు. తమ పేదరికాన్ని లెక్కచేయకుండా చదువుపై దృష్టి సారించిన స్టూడెంట్లు ఏఐఈఎస్ఈసీ నిర్వహించిన ఇంటర్వ్యూలో ప్రతిభ చాటి విదేశీ పర్యటనకు ఎంపికయ్యారు. తమకు లభించిన ఈ అరుదైన అవకాశాన్ని అందిపుచ్చుకుని అక్కడి అంశాలపై సమగ్రంగా అధ్యయనం చేయడంతో పాటు తమ భవిష్యత్తుకు బాటలు వేసుకుంటామని స్టూడెంట్లు పేర్కొంటున్నారు.

ఈనాడు
epaper.eenadu.net


# ఎల్లలు దాటి.. చదువుల్లో మేటి



జిల్లా కేంద్రంలోని గిరిజన గురుకుల డిగ్రీ కళాశాల భవనం

- వివిధ రాష్ట్రాల్లో పీజీ కోర్సులకు 18 మంది ఎంపిక
- మొదటి ప్రయత్నంలోనే గిరి విద్యార్థుల ప్రతిభ

శాంతినగర్, న్యూస్‌టుడే

**గిరిజన కళాశాలలో చదివిన పేద, వ్యవసాయ కుటుంబాలకు చెందిన విద్యార్థులకు పక్కా ప్రణాళికతో ఇచ్చిన గురుకుల శిక్షణ సత్ఫలితాలిచ్చింది. డిగ్రీ కోర్సులు ప్రారంభమైన మొదటి ప్రయత్నంలో దేశంలోని వివిధ రాష్ట్రాల్లోని కేంద్ర విశ్వవిద్యాలయాల్లో పీజీ కోర్సులు చదివేందుకు ఎంపికై విద్యార్థులు కళాశాల పేరును నిలిపారు. ఆయా రాష్ట్రాల్లోని విశ్వవిద్యాలయాలకు 18 మంది విద్యార్థులు ఎంపికైన తీరుపై 'న్యూస్‌టుడే' కథనం.**

బోథ్ నియోజకవర్గ గిరిజన విద్యార్థుల కోసం గురుకుల బాలుర డిగ్రీ కళాశాలను తొలుత జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేశారు. మొదట్లో ఇరుకైన గదుల్లో విద్యనభ్యసించిన వారికి అయిదునెలల క్రితం మహిళా ఉద్యోగుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వసతిగృహ భవనాన్ని కేటాయించారు. దీంతో విశాలమైన గదుల్లో చదువుకునే వెసులుబాటు కలిగింది. ఒక్కో విభాగానికి 40 మంది చొప్పున 160 మంది విద్యార్థులతో మొదట 2017-18లో విద్యా సంవత్సరాన్ని ప్రారంభించారు. వసతితోపాటు అవసరమైన పుస్తకాలు, ట్రాలీబ్యాగ్, టీషర్ట్, దుప్పట్లు, యూనిఫాం అందించి ప్రోత్సహించారు. కరోనా కాలంలోనూ జాగ్రత్తలు పాటిస్తూ ప్రణాళికా బద్ధంగా విద్యార్థులకు పాఠాలను బోధించారు. 2019-20లో డిగ్రీ పూర్తి చేసి మంచి మార్కులు సాధించడంతో పాటు పీజీ ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబర్చి దేశంలోని బనారస్, పంజాబ్, బిహార్, హర్యాణా, కేరళ, జార్ఖండ్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో పీజీ కోర్సులకు ఎంపికయ్యారు. డిగ్రీ కోర్సులు ప్రారంభమైన మొదటి ప్రయత్నంలోనే ఉత్తమ ఫలితాలు సాధించడంపై హర్షం వ్యక్తమవుతోంది.



విద్యార్థులతో పుర అధ్యక్షుడు జోగు ప్రేమేందర్, అధికారులు

## తెలుగు ఆచార్యుడిగా సేవలందిస్తా..

**మెస్రం కృష్ణకుమార్, గాదిగూడ, తిరునగరి హరీష్, నిర్మల్**



ఎంఏ తెలుగు చదివేందుకు బనారస్ హిందూ యూనివర్సిటీలో సీటు సాధించడం సంతోషంగా ఉంది. ప్రిన్సిపల్‌తో పాటు అధ్యాపక బృందం ప్రత్యేక శ్రద్ధతో బోధించిన తీరు మా నైపుణ్యాన్ని పెంపొందించి సీటు సాధించేలా చేసింది. భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి తెలుగు ఆచార్యుడిగా విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిస్తా.

## కళాశాల రుణం తీర్చుకుంటాం

**ఎస్.రజనీకాంత్, భీంపూర్, హెచ్.జ్యలేందర్, జైనథ్**



కళాశాలలో బీకామ్ డిగ్రీ కోర్సులతోపాటు ప్రత్యేక శిక్షణ ఇవ్వడంతో ఇతర రాష్ట్రాల్లోని కేంద్రీయ విశ్వవిద్యాలయంలో సీటు సాధించగలిగాం. ప్రభుత్వ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవడంతో మాలాంటి పేదలకు మేలు జరుగుతోంది. భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగాలు సాధించి సమాజానికి సేవ చేయడంతో పాటు ఉన్నతికి కారణమైన కళాశాలకు ఆర్థికసాయాన్ని అందించి రుణాన్ని తీర్చుకుంటాం.

## ప్రభుత్వ సహకారాన్ని మరువలేను

**మెస్రం శ్రీకాంత్, తలమడుగు**



తల్లిదండ్రులు లేని దివ్యాంగుడినైన నేను మేనమామ వద్ద ఉంటూ గురుకులంలో బీఎస్సీ బీజడ్సీ చదివా. తమిళనాడులోని కేంద్రీయ విశ్వవిద్యాలయంలో ఎంఎస్సీ-కెమిస్ట్రీ కోర్సు చదివేందుకు ఎంపికవడం అదృష్టంగా భావిస్తున్నా. ప్రభుత్వం మాలాంటి పేదలకు అందిస్తోన్న సహకారాన్ని జీవితాంతం మరువలేను. గ్రూప్-1 అధికారిగా ఎదిగి జిల్లా ప్రజలకు సేవలందించాలని ఉంది.

## ఉన్నతంగా ఎదగాలి

**శ్రీనివాస్‌స్వామి, కళాశాల ప్రిన్సిపల్**



ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను పేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి. నైపుణ్యం కలిగిన అధ్యాపకులతో విద్యార్థులకు బోధించడంతో దేశవ్యాప్తంగా ఉన్న కేంద్ర విశ్వవిద్యాలయాల్లో పీజీ చదివేందుకు కళాశాల విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించి ఎంపికవడం తమ కృషికి ఫలితంగా భావిస్తున్నాం. ఉన్నత చదువులు చదివేందుకు సీట్లు సాధించిన విద్యార్థులు ఆ కోర్సులను విజయవంతంగా పూర్తి చేసి ఉన్నతాధికారులుగా ఎదిగి జిల్లాకు సేవలందించాలి.


Date : 26/01/2021 EditionName : TELANGANA( ADILABAD ) PageNo :

# అందరికంటే భిన్నంగా ఆలోచించాలి

● కలెక్టర్ దివ్య దేవరాజన్



స్వేరోస్ సభ్యుడికి బహుమతిని అందజేస్తున్న కలెక్టర్

**ఆదిలాబాద్‌టౌన్, మే31:** ఈజిప్టు దేశంలో నెల రోజుల పాటు పరిశోధనకు ఎంపికైన జూనియర్ స్వేరోస్ అందరికంటే భిన్నంగా ఆలోచించి దేశ ఉన్నతిని చాటి చెప్పాలని జిల్లా కలెక్టర్ దివ్య దేవరాజన్ అన్నారు. స్వేరోస్ విక్టరీ డే సందర్భంగా జిల్లా కలెక్టర్‌ను కలిసిన స్వేరోస్‌లకు ఆమె పలు అంశాలను సూచించారు. ఇందులో భాగంగా ఈజీప్టు దేశంలో నెల రోజుల పాటు పరిశోధనలకు ఎంపికైన జూనియర్ స్వేరోస్‌కు విక్టరీ డే పుస్తకాన్ని బహూమతిగా అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తాను కూడా ఇంత వరకు ఈజిప్టు దేశం కూడా చూడలేదని ఇందుకు ఎంపికైన స్వేరోస్ గొప్ప అవకాశంగా వినియోగించుకొని అందరికంటే భిన్నంగా ఆలోచించాలని సూచించారు. అప్పుడే అందరికి ఆదర్శవంతంగా నిలుస్తారని తెలిపారు. అనుకున్నది సాధించాలంటే కృషి పట్టుదలతో ముందుకు సాగాలని అన్నారు. ఇందులో స్వేరోస్ సంఘం జిల్లా అధ్యక్షుడు ఊశన్న, సభ్యులు పొచ్చన్న తదితరులున్నారు.


ఆంధ్రజ్యోతి Sat, 01 June 2019
https://epaper.andhrajyothy.com/c/:





# గురుకులాల్లో నాణ్యమైన బోధన

ఆదిలాబాద్‌టౌన్, జనవరి 20: రాష్ట్ర ప్రభుత్వం పేదబడుగు బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు గురుకులాలను ఏర్పాటు చేసిందని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. బుధవారం పట్టణంలోని గిరిజన గురుకుల డిగ్రీ కళాశాలలో చదివి దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఉన్న కేంద్ర విశ్వ విద్యాలయాల్లో పీజీ సీట్లు సాధించిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ప్రాముఖ్యతనిస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలను ప్రోత్సహించే విధంగా గురుకులాలను ఏర్పాటు చేసి అందరికి సమానంగా నాణ్యమైన విద్యను అందజేస్తుందన్నారు. విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు వెళ్లాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసస్వామి, గిరిజన క్రీడల అభివృద్ధి అధికారి పార్థసారథి తదితరులున్నారు.



ఈనాడు

7

# గురుకులంలో క్రీడా రత్నాలు..

న్యూస్‌టుడే, ఆదిలాబాద్ క్రీడావిభాగం/ శాంతినగర్:

వీరంతా గిరిజన పేద విద్యార్థులు. డిగ్రీ చదువుతూనే ఇష్టమైన ఆటలను ఎంచుకొని అందులో రాణిస్తున్నారు. ఎన్ని ప్రతికూలతలొచ్చినా వాటిని అధిగమిస్తూ ముందుకు కదిలారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించారు. ఇటీవల వివిధ ప్రాంతాల్లో జరిగిన జాతీయస్థాయి దక్షిణ భారత విశ్వవిద్యాలయాల పోటీల్లో సత్తా చాటారు. ఆదిలాబాద్ తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల(పురుషుల) తరఫున ప్రాతినిధ్యం వహించి జాతీయ రాష్ట్ర స్థాయిలో పతకాలు సాధించారు.. గురుకులంలో క్రీడా రత్నాలుగా రాణిస్తున్న విద్యార్థుల గురించి 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

- దక్షిణ భారత పోటీల్లో పతకాలు
- రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణింపు

*గతంలో..*

- 2018-19లో తొమ్మిది మంది క్రీడాకారులు జాతీయస్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహించారు.
- కాకతీయ విశ్వవిద్యాలయం పోటీల్లో ఎస్.రజనీకాంత్ 5కి.మీ.ల పరుగులో వెండి, డి.అర్జున్ రజత పతకాలు సాధించారు.
- జాతీయస్థాయి ఖోఖో ఆసోసియేషన్ మీట్‌లో జలపతి, రాకేందర్‌లు తెలంగాణ జట్టు తరఫున ఆడి ఆల్‌రౌండర్‌లుగా రాణించారు. వెండి పతకాలు గెలిచారు.

కళాశాల ప్రిన్సిపల్, వ్యాయామ ఉపాధ్యాయులతో పురస్కారాలు అందుకున్న గిరిజన విద్యార్థులు

## భారత్‌కు ఆడడమే లక్ష్యం

**పేరు:** కుడ్మ సూర్యారావు, జాతీయస్థాయి హాకీ క్రీడాకారుడు
**నివాసం:** జాలంతాండ కొలాంగూడ(ఇంద్రవెల్లి)
**ఆడిన పోటీలు:** 10 రాష్ట్రస్థాయి, 3 జాతీయస్థాయి
ఇటీవల బెంగళూరులో జరిగిన దక్షిణ భారత జాతీయస్థాయి విశ్వవిద్యాలయాల పోటీల్లో పాల్గొన్న ఈయన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ జట్టుపై ఒక గోల్ చేశారు. భారత్ జట్టు తరఫున ఆడి దేశగౌరవాన్ని చాటడమే లక్ష్యమని చెబుతున్నాడు.

## క్రీడా విభాగంలో కొలువు సాధిస్తా

**పేరు:** పవార్ అమర్‌నాథ్, జాతీయస్థాయి హాకీ క్రీడాకారుడు
**నివాసం:** గుడాట్‌తాండ(బజార్‌హత్నూర్)
**ఆడిన పోటీలు:** 14 రాష్ట్రస్థాయి, 3 జాతీయస్థాయి
బెంగళూరులో జరిగిన సౌత్‌జోన్ యూనివర్సిటీ పోటీల్లో రాణించారు. జేఎన్‌టీయూ హైదరాబాద్‌పైన ఒక గోల్ చేసి తమ జట్టును గెలిపించారు. క్రీడా విభాగంలో పీడీ అయి అనేకమందిని దేశానికి పేరుతెచ్చే క్రీడాకారులను తయారు చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాడు.

## వ్యాయామ శిక్షకుడిగా మారాలని

**పేరు:** బాలావత్ సాయికుమార్, జాతీయ స్థాయి వాలీబాల్ క్రీడాకారుడు
**నివాసం:** కొత్తగూడెం(ఉట్నూరు)
**ఆడిన పోటీలు:** 8 రాష్ట్రస్థాయి, 2 జాతీయస్థాయి
వాలీబాల్ ఆటలో సెట్టర్ అనేది అత్యంత కీలక స్థానం. సర్వీస్‌గా వచ్చిన బంతిని ఎంతో సమయస్ఫూర్తితో లేపి ఇవ్వడంలో ప్రావీణ్యం పొందారు. ఈయన విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం జట్టుపైన ఆడి చక్కని ప్రతిభ కనబర్చారు. ఉత్తమ క్రీడాకారుడిగా ఎంపికయ్యారు. పీడీ కావాలనే లక్ష్యంతో సాధన చేస్తున్నానంటున్నారు.

## గెలుపు గుర్రం ఈ ఆల్‌రౌండర్

**పేరు:** జాదవ్ ఇందల్‌సింగ్, జాతీయస్థాయి క్రికెట్ క్రీడాకారుడు
**నివాసం:** నాగల్‌కొండ(నార్నూరు)
**ఆడిన పోటీలు:** 2 రాష్ట్రస్థాయి, 2 జాతీయస్థాయి
సెంచరీ సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్న ఇందల్‌సింగ్ క్రికెట్ ఆటలో ఆల్‌రౌండర్‌గా జట్టుకు గెలుపు గుర్రంగా మారారు. ఇటీవల మైసూరులో జరిగిన విశ్వవిద్యాలయాల పోటీల్లో బ్యాటింగ్, బౌలింగ్ అంశాల్లో రాణించారు. కేయూపైన 5 వికెట్లు తీశారు. వెల్‌టెక్ యూనివర్సిటీ జట్టుపై హ్యాట్రిక్ సాధించారు.

## ప్రత్యర్థులకు హడల్..

**పేరు:** గుగ్లావత్ నవీన్, జాతీయస్థాయి వాలీబాల్ క్రీడాకారుడు
**నివాసం:** గోసంపల్లి(నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం)
**ఆడిన పోటీలు:** 12 రాష్ట్రస్థాయి, 7 జాతీయస్థాయి
నవీన్ ఇటీవల వైజాగ్‌లో జరిగిన సౌత్‌జోన్ యూనివర్సిటీ పోటీల్లో విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంపైన ఆడి తెలంగాణ జట్టును గెలిపించారు. వాలీబాల్ పోటీల్లో వేగంగా కొట్టిన షాట్లతో ప్రత్యర్థులను గడగడలాడిస్తారు. జాతీయ వాలీబాల్ క్రీడాకారుడిగా ఎదిగి దేశం తరఫున ఆడడమే లక్ష్యమంటున్నారు.

## మెస్సీ స్ఫూర్తితో ముందుకు

**పేరు:** పొల్క లక్ష్మణ్, జాతీయస్థాయి ఫుట్‌బాల్ క్రీడాకారుడు
**నివాసం:** చిన్న బెల్లాల్(నిర్మల్ జిల్లా కడెం మండలం)
**ఆడిన పోటీలు:** 3 రాష్ట్రస్థాయి, 2 జాతీయస్థాయి
అంతర్జాతీయ క్రీడాకారుడు మెస్సీ ఆటతీరును అనుకరించడమే కాకుండా ఆయన స్ఫూర్తితో ఆటలో డిఫెండర్‌గా రాణిస్తున్నారు. ఇటీవల జరిగిన విశ్వవిద్యాలయాల పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి మొత్తం ఆయిదు గోల్స్ చేశారు. భవిష్యత్తులో ఫుట్‌బాల్ కోచ్‌గా ఎదగాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు చెబుతున్నారు.

## ఆటల్లోనూ ప్రతిభావంతులు

**- ఎ.శ్రీనివాసస్వామి, ప్రిన్సిపల్**

తమ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు చదువుల్లోనే కాదు వివిధ ఆటల్లోనూ చక్కని ప్రతిభను కనబరుస్తున్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధిస్తున్నారు. చదువుతో పాటు ఆటల్లో రాణించేలా విద్యార్థులకు అవసరమైన వాటన్నింటినీ సమకూరుస్తున్నాం. వచ్చే స్పోర్ట్స్ క్యాలెండర్‌లో ఇంకా మెరుగైన ఫలితాలు సాధిస్తాం.

## ప్రత్యేక శిక్షణతో సత్ఫలితాలు

**- దాసారపు సందీప్, పీడీ**

రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల తేదీలు ఖరారు కాగానే ముందస్తుగా నిర్వహించిన శిక్షణ శిబిరాల వల్ల సత్ఫలితాలు సాధిస్తున్నాం. ఆటల్లో విద్యార్థుల రాణిస్తోన్న ఎంపిక చేసి ప్రత్యేక శిక్షణ అందించడం వల్ల వారిలో నైపుణ్యం పెంపొంది పతకాలు సాధించేలా చేస్తోంది. డిగ్రీలో క్రీడా గురుకులం ఏర్పాటైతే చాలామంది క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు సాధించే అవకాశాలుంటాయి.

Date : 05/03/2020 EditionName : TELANGANA( ADILABAD ) PageNo : Page 06-07



# Criteria 7 - Institutional Values and BestPractices

ఈనాడు
epaper.eenadu.net

# ‘గిరి’ విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి

## ఆర్‌సీవో లక్ష్మయ్య ☛ ఈజిప్టు వెళ్లివచ్చిన విద్యార్థులకు ఘన స్వాగతం

**శాంతినగర్, న్యూస్‌టుడే:** గిరిజన కళాశాలల్లో కార్పొరేట్ స్థాయిలో అన్ని వసతులు కల్పించి విద్యాబుద్ధులు నేర్పిస్తున్నారని, వీటిని సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా గిరిజన గురుకుల కళాశాలల ప్రాంతీయ అధికారి లక్ష్మయ్య అన్నారు. ఈజిప్టు పర్యటనను విజయవంతంగా ముగించుకొని ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి తిరిగి వచ్చిన టి.సాయికిరణ్, కె.సురేందర్‌లను కళాశాల అధ్యాపక బృందం, తోటి విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పాలనాధికారి క్యాంపు కార్యాలయం సమీప ప్రాంతం నుంచి గిరిజన గురుకుల డిగ్రీ కళాశాల వరకు బ్యాండు మేళాలతో స్వాగత ర్యాలీ నిర్వహించారు. ఆర్‌సీవో, ప్రిన్సిపల్‌లు విద్యార్థులకు పూలమాలలు వేసి శాలువాతో సన్మానించి పరిశోధన యాత్ర విజయవంతంపై అభినందించారు. ఆర్‌సీవో మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో నివసించే పేద గిరిజన విద్యార్థులు చదువుతో పాటు అన్నిరంగాల్లో రాణించేలా రాష్ట్ర ప్రభుత్వం, గిరిజన గురుకులాల సమాఖ్య ప్రోత్సహిస్తోందన్నారు. ఆదిలాబాద్‌లోని గిరిజన డిగ్రీ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఈజిప్టుకు వెళ్లగా, ఉట్నూరు, ఆసిఫాబాద్ కళాశాలల్లో డిగ్రీ చదువుతున్న ఆకుల మమత, పూజ చైనా దేశానికి వెళ్లి వచ్చారన్నారు. విద్యార్థులు మాట్లాడుతూ పేదరికంలో ఉన్న తాము ఈజిప్టు దేశంలో 45 రోజుల పాటు ఉండి అక్కడి విద్యా, ఆర్థిక, సామాజిక రంగాలపై పరిశోధన చేసి రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ పర్యటన వల్ల అక్కడి పర్యాటక ప్రాంతాలను సందర్శించడంతో పాటు ఆదేశ స్థితిగతులను తెలుసుకోగలిగామన్నారు. ఈ పర్యటన గొప్ప అనుభూతిని మిగిల్చడంతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఎక్కడికైనా వెళ్లే ధైర్యం అలవడిందని పేర్కొన్నారు. ఈజిప్టు నుంచి తీసుకవచ్చిన కళారూపాలను ఆర్‌సీవోకు అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ పుట్ట లక్ష్మణ్, వైస్ ప్రిన్సిపల్ శిరీష, అధ్యాపకులు విఠల్, మహేష్, సురేష్, నవీన్‌కుమార్, సందీప్, అంజలి తదితరులు ఉన్నారు.




ఈజిప్టు వెళ్లివచ్చిన గిరిజన విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తున్న కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు



విద్యార్థులను సన్మానిస్తున్న ఆర్‌సీవో, ప్రిన్సిపల్

Date : 07/09/2019 EditionName : TELANGANA( ADILABAD ) PageNo : Page 16

2 ఈనాడు ఆదిలాబాద్ గురువారం 2 మే 2019

# గిరిజన 'స్టార్స్' మెరిశారు

## జేఈఈ-మెయిన్‌లో 18 మందికి ర్యాంకులు ☆ గురుకులాల్లో ప్రత్యేక శిక్షణతో సత్ఫలితాలు



జేఈఈ-మెయిన్‌లో మెరిసిన గిరిజన గురుకుల విద్యార్థులు

**శాంతినగర్, న్యూస్‌టుడే:**

**గిరిజన గురుకుల కళాశాలల్లో ఇంటర్ విద్యతో పాటు జేఈఈ, ఐఐటీ, నీట్ వంటి ప్రవేశ పరీక్షల్లో రాణించేలా అందిస్తోన్న ప్రత్యేక శిక్షణ సత్ఫలితాలనిస్తోంది. స్టార్స్-50 పేరిట ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గిరిజన గురుకుల కళాశాలల్లో చదువుతున్న మెరికల్లాంటి విద్యార్థులను ఎంపిక చేసి ప్రత్యేక శిక్షణ అందించారు. ఉన్నతాధికారుల ప్రోత్సాహం, అధ్యాపకుల ప్రత్యేక శ్రద్ధతో విద్యాబుద్ధులు అందించడంతో వారు జేఈఈ మెయిన్స్ పరీక్షల్లో రాణించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక పరీక్ష ద్వారా వీరిని ఎంపిక చేసి శిక్షణ అందించారు. ఇటీవల విడుదలైన జేఈఈ-మెయిన్ ఫలితాల్లో 18మంది అర్హత సాధించారు. ఈ నేపథ్యంలో వారికి అందించిన శిక్షణ, ఫలితాలు తదితర అంశాలపై 'ఈనాడు-ఈటీవీ' ప్రత్యేక కథనం..**

గిరిజన గురుకులాల్లో పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువుకుంటారు. వారికి కార్పొరేట్ స్థాయిలో విద్యాబుద్ధులు నేర్పించడంతో పాటు చదువులో ఉన్నతంగా రాణించేలా సీఓఈ కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్సీ (సీఓఈ) పేరిట ప్రత్యేక బోధన అందిస్తున్నారు. ఇందులో భాగంగా 2015-16 విద్యా సంవత్సరంలో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఇంటర్ కోర్సులతో పాటు ప్రత్యేక శిక్షణను అందిస్తున్నారు. ఎంపీసీ, బైపీసీ ఇంటర్ చదువులతో పాటు జేఈఈ, ఐఐటీ, నీట్ వంటి పరీక్షల్లో విజయం సాధించేలా ప్రత్యేక విషయ నిపుణులతో విద్యాబుద్ధులు నేర్పిస్తున్నారు.

స్టార్స్-50 పేరిట ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మొత్తం తొమ్మిది(09) గిరిజన గురుకుల కళాశాలల నుంచి 2018-19 విద్యా సంవత్సరానికి ప్రత్యేక పరీక్షల ద్వారా స్టార్స్-50కి 45 మందిని ఎంపిక చేశారు. జిల్లా కేంద్రంలోని గిరిజన గురుకుల బాలుర కళాశాల ఆవరణలోని యూత్ శిక్షణ కేంద్రంలో వీరికి ప్రత్యేకంగా పాఠ్యాంశాలు బోధించారు. ఉదయం 6.15 నుంచి రాత్రి 9.30 ప్రత్యేక విషయ నిపుణులతో బోధన అందించారు. ఉదయం 6.15 నుంచి 8.15 వరకు తిరిగి సాయంత్రం 5.15 నుంచి 7.15 వరకు ఐఐటీ, జేఈఈ, నీట్‌లలో మొత్తం నాలుగు గంటలు ప్రత్యేక బోధన అందించారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఇంటర్ పాఠ్యాంశాలపై బోధన ఉంటుంది. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 వరకు స్టడీఅవర్స్, తిరిగి రాత్రి 8గంటల నుంచి 9.30 వరకు స్టడీఅవర్స్‌ను కేటాయిస్తూ వారు పరీక్షల్లో విజయం సాధించేలా మొత్తం 10మంది అధ్యాపకులతో పాటు కంప్యూటర్ల ద్వారా ప్రత్యేక శిక్షణ అందించారు. గిరిజన సంక్షేమశాఖ, ఐటీడీఏ సహకారంతో స్టడీసర్కిల్ మెటీరియల్ కూడా అందించి పరీక్షల్లో విజయం సాధించేలా తీర్చిదిద్దారు.

### దేశానికి సేవలందిస్తాం - ఎంపికైన విద్యార్థులు

మారుమూల గ్రామాలకు చెందిన గిరిజన విద్యార్థులకు ప్రభుత్వం చేయూతనిచ్చి విద్యారంగంలో ఉన్నతంగా ప్రోత్సహించడం సంతోషకరం. గోండు, లంబాడ, మన్నె, కోయ, పర్ధాన్ తెగలకు చెందిన నిరుపేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో ఇంటర్ విద్యను బోధించడంతో పాటు జేఈఈ, ఐఐటీ, నీట్‌లలో విజయం సాధించేలా శిక్షణ అందించడం శుభపరిణామం. ప్రభుత్వానికి రుణపడి ఉంటాం. అవకాశాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా దేశానికి సేవలందిస్తాం.



### పరీక్షలో రాణించడంతో గర్వంగా ఉంది

మేము పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులం. ప్రభుత్వం అన్నిసౌకర్యాలతో విద్యను అందిస్తుండటం సంతోషకరం. దూరప్రాంతాల నుంచి వచ్చిన మాకు విద్యాబుద్ధులతో పాటు భోజన, వసతి, స్టడీమెటీరీయల్‌ను అందించి పరీక్షల్లో ప్రతిభ కనబర్చేలా తీర్చిదిద్దడంలో అధ్యాపకుల కృషి ఎంతో ఉంది. మా విజయంలో ఉన్నతాధికారుల కృషి మరువలేనిది.



### ప్రత్యేక బోధనతోనే సత్ఫలితాలు

**- సూర్యప్రకాష్, మహ్మద్ జహీర్, బోధకులు**

ఇంటర్ ఎంపీసీ, బైపీసీ పాఠ్యాంశాలతో పాటు జేఈఈ, ఐఐటీ, నీట్ పరీక్షల్లో రాణించేలా అందిస్తోన్న ప్రత్యేక శిక్షణ పరీక్షల్లో విజయం సాధించేలా నైపుణ్యాన్ని పెంపొందిస్తోంది. విద్యార్థులు వారి పోషకుల్లో సంకల్ప బలం ఎక్కువగా ఉంటే ఆదిశగా సాధన చేయడంతో పాటు విజయతీరాలను చేరేందుకు ఆస్కారముంటుంది. విద్యార్థులు పట్టుదలతో సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ క్రమశిక్షణతో సాధన చేస్తే విజయం సాధించవచ్చు.



### గిరిపుత్రులు ఉన్నతంగా ఎదగాలి

**- శ్రీనివాస్ స్వామి, స్టార్-50 కార్యక్రమ సమన్వయ అధికారి**

ప్రభుత్వం అందిస్తోన్న అవకాశాన్ని గిరిపుత్రులు సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలి. అధ్యాపకుల సమష్టి కృషితోనే స్టార్-50లో ప్రత్యేక బోధన ద్వారా జేఈఈ-మెయిన్స్‌లో ఉత్తమ ఫలితాలు సాధించాం. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 45 మందికి శిక్షణ అందించగా అందులో 18మంది విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించడం తాము చేసిన కృషికి ఫలితంగా భావిస్తున్నాం. వీరంతా జేఈఈ-అడ్వాన్స్‌లోనూ విజయం సాధిస్తారని ఆశిస్తున్నాం.



ఈనాడు
epaper.eenadu.net

# ఉన్నత లక్ష్యాలతో ఉత్తమంగా ఎదగాలి

## గిరి విద్యార్థులకు పాలనాధికారి అభినందనలు



గిరి విద్యార్థులకు పోటీ పరీక్షల పుస్తకాలను అందజేస్తున్న పాలనాధికారి దివ్య దేవరాజన్

**శాంతినగర్, న్యూస్‌టుడే :** గిరి విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని సాధించి ఉత్తమంగా ఎదగాలని జిల్లా పాలనాధికారి దివ్య దేవరాజన్ గిరిజన విద్యార్థులకు సూచించారు. ఉత్తమ ప్రతిభతో ఈజిప్టు దేశ పర్యటనను దిగ్విజయంగా పూర్తి చేసి తిరిగి వచ్చిన విద్యార్థులు టి.సాయికిరణ్, సురేందర్‌లు శుక్రవారం సాయంత్రం పాలనాధికారిని కలిశారు. ఈ సందర్భంగా పాలనాధికారి విద్యార్థులతో మాట్లాడుతూ పర్యటన ఎలా సాగిందని దాని వల్ల కలిగిన ఉపయోగాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాలనాధికారి మాట్లాడుతూ గిరిజన విద్యార్థులకు ప్రభుత్వం విద్యాబుద్ధులు నేర్పించడంతో పాటు అన్ని రంగాల్లో రాణించేలా ప్రోత్సహిస్తోందన్నారు. అవకాశాలను సద్వినియోగించుకొని భవిష్యత్తులో ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉన్నత చదువులు చదివి జిల్లాకు సేవలందించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులకు పోటీపరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను అందజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గిరిజన గురుకులాల ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రాంతీయ సమన్వయ అధికారి లక్ష్మయ్య, ప్రిన్సిపల్ పుట్ట లక్ష్మణ్‌లు ఉన్నారు.

Date : 07/09/2019 EditionName : TELANGANA( ADILABAD ) PageNo : Page 04

II — ఈనాడు ఆదిలాబాద్

# ప్రయోజకులు కావాలి

**పాలనాప్రాంగణం, న్యూస్‌టుడే:** విద్యార్థులు చదువులో ప్రతిభ చూపుతూ ఆయా కోర్సుల్లో చేరి ప్రయోజకులై సమాజానికి సేవ చేయాలని పాలనాధికారి దివ్య దేవరాజన్ ఆకాంక్షించారు. స్టార్స్-50 కార్యక్రమంలో శిక్షణ పొందిన 18 మంది గిరిజన విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్‌కు అర్హత సాధించడంతో పాటు మరో పది మంది విద్యార్థులు ప్రతిష్ఠాత్మక నిట్ కోర్సుల్లో ప్రవేశం పొందే అవకాశం దక్కించుకున్నారు. వీరంతా మంగళవారం క్యాంపు కార్యాలయంలో పాలనాధికారిని కలవగా.. వారిని అభినందిస్తూ పలు సూచనలు చేశారు. విద్యార్థులు ప్రతిభ కనబర్చడంలో కృషిచేసిన ప్రిన్సిపల్ డా.ఎ.శ్రీనివాసస్వామితో పాటు అధ్యాపకులను అభినందించారు.

### ఈజిప్టు దేశానికి జిల్లా కొలాం విద్యార్థి

**పాలనాప్రాంగణం, న్యూస్‌టుడే:** పరిశోధన నిమిత్తం ఈజిప్టు దేశానికి వెళ్లేందుకు ఎంపికైన కొలాం విద్యార్థి టేకం సాయికిరణ్‌ను పాలనాధికారి దివ్య దేవరాజన్ అభినందించారు. అసోసియేషన్ ఫర్ ఇంటర్నేషనల్ ఎక్ఛేంజ్ ఆఫ్ స్టూడెంట్ ఇన్ ది ఫీల్డ్ ఎకానమిక్స్ అండ్ కామర్స్ అనే సంస్థ తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఇంటర్వ్యూ నిర్వహించగా.. అందులో జిల్లాకు చెందిన టేకం సాయికిరణ్ ఎంపికయ్యారు. కొలాం తెగకు చెందిన సాయికిరణ్ ఈజిప్టు దేశం కకావడం పట్ల పాలనాధికారి మంగళవారం తన క్యాంపు కార్యా కంగా పిలిపించి అభినందించారు. కార్యక్రమంలో ఐటీడీఏ పీ కళాశాల ప్రిన్సిపల్ డా.ఎ.శ్రీనివాసస్వామి పాల్గొన్నారు.

### జేఈఈలో గిరిజన గురుకుల విద్యార్థుల ప్రతిభ

**శాంతినగర్, న్యూస్‌టుడే:** జేఈఈ మెయిన్స్ పరీక్షల్లో గి డిగ్రీ విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చారు. జిల్లా జన గురుకుల డిగ్రీ కళాశాలలో ఇంటర్ చదువుతున్న 18 వ ఎంపికయ్యారు. స్టార్స్-50 కార్యక్రమంలో భాగంగా 45 మం ఇంటర్ చదువులతో పాటు జేఈఈ, నిట్‌లలో ప్రత్యేక శి అందులో 18 మంది అడ్వాన్స్ పరీక్షలకు అర్హత సాధించారు. కవడం పట్ల సంతోషాన్ని వ్యక్తపరుస్తూ కళాశాలలో మంగళవా అధ్యాపకులతో కలిసి వారికి పుష్పగుచ్ఛాన్ని అందించి అభిన కోఆర్డినేటర్, కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ స్వామి, మాట్లాడుత



విద్యార్థులతో మాట్లాడుతున్న పాలనాధికారి దివ్య దేవరాజన్



ఆసక్తిగా వింటున్న విద్యార్థులు



లలితను అభినం



# Criteria 7 - Institutional Values and BestPractices



# తొలి అడుగులోనే విజయం

ఆదిలాబాద్ సాంస్కృతికం, శాంతినగర్- న్యూస్‌టుడే

వారంతా గిరిపుత్రులు.. వ్యవసాయ కుటుంబాల నుంచి వచ్చినవారు.. ప్రభుత్వ గురుకులాల్లో విద్యనభ్యసిస్తున్నారు. ఒకవైపు సాంస్కృతిక విభాగాల్లో రాణిస్తూ, మరోవైపు క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నారు. తాజాగా ఈనెల మార్చి 13 నుంచి 16 వరకు జనగామలో జరిగిన రాష్ట్రస్థాయి సూపర్‌నోవాలో పాల్గొన్నారు. తొలి అడుగులోనే బృందనృత్యం విభాగంలో విజేతగా నిలిచి సాంఘిక, సంక్షేమ గురుకులాల రాష్ట్ర కార్యదర్శి డా. ఎస్.ప్రవీణ్‌కుమార్ నుంచి ప్రశంసలు అందుకున్నారు.. మరొకరేమో ఆలిండియా వాలీబాల్ పోటీల్లో పాల్గొన్న మొదటి గిరిజన గురుకులాల క్రీడాకారుడిగా ఘనతను సాధించారు. ఈనేపథ్యంలో సాంస్కృతికం, క్రీడల్లో తనదైన ప్రత్యేకతను చాటుతున్న ఆదిలాబాద్ గురుకులం డిగ్రీ విద్యార్థులపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

- రాష్ట్రస్థాయి సూపర్‌నోవాలో అత్యుత్తమ ప్రతిభ
- నృత్యాల్లో ప్రథమం, ఆలిండియా వాలీబాల్ పోటీల్లో మెరుపులు
- సాంస్కృతికం, క్రీడల్లో గురుకులం డిగ్రీ విద్యార్థుల ప్రతిభ

## సూపర్‌నోవా అంటే..

సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని యువత కోసం ఏటా నిర్వహించే యువజనోత్సవాలు మనందరికి తెలిసిన విషయమే. ఇదే తరహాలో డిగ్రీ చదివే గురుకులాల్లోనూ పోటీలు నిర్వహించాలని రాష్ట్ర గురుకులాల సంక్షేమ కార్యదర్శి డా. ఆర్. ఎస్. ప్రవీణ్ సంకల్పించారు. సూపర్‌నోవాగా నామకరణం చేసి అందులో జానపద, పాశ్చాత్య, శాస్త్రీయ నృత్యాలు, పాటలు, ఉపన్యాసం, నాటికలు, ఏక పాత్రాభినయం, వంటావార్పు, ఫ్యాన్సీడ్రెస్, చర్చావేదిక, క్విజ్ అంశాలు పొందుపర్చారు. వాటిని ఈ ఏడాది మార్చిలో జనగామలో ప్రారంభించారు.

## 72 గంటల సాధన

జనగామలో జరిగిన మొట్టమొదటి సూపర్‌నోవాలో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం బాలుర, బాలికలకు సంబంధించిన 21 డిగ్రీ కళాశాలలు పాల్గొన్నాయి. ఆదిలాబాద్ గురుకులం డిగ్రీ కళాశాల బృంద నృత్యం విభాగాన్ని ఎంచుకుంది. పోటీల కంటే మూడ్రోజుల ముందు నృత్యంలో ప్రవేశం ఉన్న ఐదుగురు విద్యార్థులు తులసీరాం, ప్రకాశ్, శివచరణ్, సాయినిఖిల్, రజనీకాంత్‌లను ఎంపిక చేసిన కళాశాల పీడీ డి.సందీప్ ఛాలెంజ్‌గా తీసుకున్నారు. స్వల్ప సమయంలో 72 గంటలపాటు "చూడ చక్కని తల్లి.. చుక్కల్లో జాబిల్లి" పాటపై నృత్యంలో సన్నద్ధం చేశారు. అంతటి పోటీ తీవ్రతలోనూ ఒత్తిళ్లను అధిగమించిన ఆదిలాబాద్ విద్యార్థులు వేదికపై అత్యుత్తమంగా నృత్య ప్రదర్శన చేసి రాష్ట్రస్థాయి విజేతగా నిలిచారు.

సూపర్‌నోవా రాష్ట్రస్థాయి బృందనృత్యంలో విజేతలుగా నిలిచిన ఆదిలాబాద్ గిరిజన గురుకులం డిగ్రీ విద్యార్థులు

## ముందుండి నడిపించిన 'నాయకుడు'

నాయకుడు సరిగా లేకపోతే ఏ రంగంలోనైనా మిశ్రమ ఫలితాలొస్తాయి. కానీ ఈ నృత్య బృందానికి నాయకత్వం వహించిన మడావి తులసీరాం మాత్రం తన సహచరులతో సమన్వయంగా ఉండి ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపారు. ఈయన భీంపూర్ మండలం డబ్బకూచి గ్రామానికి చెందిన కాశీరాం, పార్వతిబాయి దంపతుల సంతానం. పాఠశాల స్థాయి నుంచే ఏకలవ్యుడిలా స్వయంగా నృత్యాన్ని నేర్చుకొని అనేక వేదికలపై బహుమతులు గెలిచారు. ఇదేకాకుండా గోండి భాషలో ఆరు, రైతాంగంపై తెలుగుభాషలో మూడు పాటలు రాశారు. ఆ పాటలపైన కళాశాల వార్షికోత్సవాల్లో నృత్యాలు చేశారు.

## వాలీబాల్‌లో ఒకేఒక్కడు

ఆలిండియా వాలీబాల్ పోటీల్లో ఆడాలని ప్రతి క్రీడాకారుడు కలలు కంటాడు. అందుకనుగుణంగా సాధన చేస్తాడు. అందులో ఎంపిక కోసం నిరంతరం శ్రమిస్తాడు. ఇదే కోవకు చెందుతాడు జి.నవీన్‌కుమార్. ఈయన నిర్మల్ జిల్లా కడెం గ్రామానికి చెందిన రాజు, లలితల సంతానం. ఐదోతరగతి నుంచి ఆదిలాబాద్ గురుకులంలో చదువుతున్న ఈయన ఆరడుగుల పైనే ఎత్తు ఉండటంతో వాలీబాల్ ఆటను ఎంచుకొని తీవ్రంగా సాధన చేశారు. 12కు పైగా రాష్ట్రస్థాయి, నాలుగుసార్లు జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నారు. జూనియర్స్ జాతీయస్థాయి పోటీల్లో కాంస్య పతకాన్ని సాధించారు.

తాజాగా చెన్నైలో జరిగిన ఆలిండియా వాలీబాల్ పోటీల్లో కాకతీయ విశ్వవిద్యాలయం జట్టుకు ప్రాతినిధ్యం వహించిన ఉమ్మడి జిల్లాల నుంచి ఒకే ఒక్కడిగా ఎంపికైన క్రీడాకారుడిగా చరిత్ర సృష్టించారు. క్రీడావిభాగంలో రైల్వేస్‌లో ఉద్యోగం సాధించి భారత జట్టుకు ఆడడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు.

## వచ్చేఏడాదిలో మనకే ఓవరాల్ ఛాంపియన్‌షిప్

**- డా.ఎ.శ్రీనివాసస్వామి, ప్రిన్సిపాల్**

సాంఘిక, సంక్షేమ గురుకులాల రాష్ట్ర కార్యదర్శి డా. ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ మొదటిసారి సూపర్‌నోవా నిర్వహించడం హర్షణీయం. ఈ సూపర్‌నోవాలో మా విద్యార్థులు నృత్యాల్లో విజేతగా నిలవడం ఆనందంగా ఉంది. వచ్చేఏడాదిలో అన్ని అంశాల్లో గెలుస్తాం. ఓవరాల్ ఛాంపియన్‌షిప్ కోసం ప్రయత్నం చేస్తాం. ఆదిలాబాద్ జిల్లా అంటే వెనుకబడిన జిల్లా కాదని నిరూపిస్తాం.

## జాతీయస్థాయిలో పతకాలు సాధిస్తాం

**- డి.దాసరి, పీడీ**

గతంలో ఎన్నో జాతీయస్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో పతకాలు సాధించా. నా విద్యార్థులు కూడా ఆ స్థాయిలో రాణించేలా లక్ష్యంగా పెట్టుకున్నా. నృత్యంలో ప్రథమం, ఆలిండియా వాలీబాల్ పోటీల్లో తన విద్యార్థి ప్రాతినిధ్యం వహించడం ఎంతో గర్వంగా ఉంది. గురుకులాల ఓఎస్‌డీ లక్ష్మయ్య, రాష్ట్రక్రీడాధికారి రమేష్‌కుమార్, ప్రాంతీయ సమన్వయకర్త వీరప్రభాకర్‌ల ప్రోత్సాహం ఎంతో ఉంది. వచ్చే సూపర్‌నోవాలో అన్ని అంశాల్లో పోటీ పడి ప్రథమంలో నిలుస్తాం.



- క్రీడల్లో రాణిస్తున్న గురుకుల గిరిపుత్రులు
- విశ్వవిద్యాలయ పోటీల్లో ప్రతిభ
- ఒకే కళాశాల నుంచి ఏడుగురు

# మెరుపై సాగరా.. ఆ గెలుపే నీదిరా!

ఆదిలాబాద్ క్రీడావిభాగం – శాంతినగర్, న్యూస్‌టుడే

వారంతా మారుమూల గ్రామాల్లో నివసించే గిరి పుత్రులు. గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో చదువుకుంటూ క్రీడల్లో రాణిస్తున్నారు. వ్యవసాయ కుటుంబాల్లో జన్మించిన వారు తల్లిదండ్రులకు దూరంగా ఉంటూ విద్యాబుద్ధులు నేర్చుకుంటున్నారు. చదువులో రాణిస్తూనే అధ్యాపకుల ప్రోత్సాహం, వ్యాయామ ఉపాధ్యాయుల ప్రత్యేక శిక్షణలో క్రీడాంశాల్లో రాటుదేలారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని బాలుర గిరిజన గురుకుల సంక్షేమ డిగ్రీ కళాశాల నుంచి ఏకంగా ఏడుగురు విద్యార్థులు దక్షిణ భారత (సౌత్‌జోన్) విశ్వవిద్యాలయ జాతీయస్థాయి పోటీలకు ఎంపికై చరిత్ర సృష్టించారు. ఈ నేపథ్యంలో వారి క్రీడా నైపుణ్యాలను వివరిస్తూ 'న్యూస్‌టుడే' కథనం..

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 22 గిరిజన గురుకుల బాలుర డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. గతేడాది నుంచి జిల్లా కేంద్రంలో ప్రారంభమైన బాలుర డిగ్రీ కళాశాల పోటీల్లో విద్యార్థులు రాణిస్తూ తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు. ప్రారంభమైన మొదటి సంవత్సరంలోనే విద్యార్థులు వాలీబాల్, హాకీ, ఫుట్‌బాల్ క్రీడాంశాల్లో ప్రతిభను చాటారు. దక్షిణ భారత విశ్వవిద్యాలయాల పరిధిలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై తమ కళాశాల పేరును నిలిపారు. ఇటీవల డిగ్రీ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో తొలిసారిగా తమ ప్రతిభను చాటారు. డిగ్రీ కళాశాల నుంచి ఏడుగురు ప్రతిభను చాటగా అందులో ఇద్దరు చెన్నైలో వాలీబాల్, ఇద్దరు గుంటూరులో హాకీ, ముగ్గురు పుదుచ్చేరీలో జరిగిన ఫుట్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబర్చారు. కళాశాల ప్రిన్సిపల్, వ్యాయామ ఉపాధ్యాయుని ప్రోత్సాహంతోనే క్రీడల్లో రాణించామని చెప్పారు.

## ఫుట్‌బాల్ ఆటలో దిట్ట

వీరు కడెంకు చెందిన పి.లక్ష్మణ్, బోథ్ మండలం మామిడి గూడకు చెందిన ఆత్రం రవీందర్. వ్యవసాయ కుటుంబం. ఇటీవల పుదుచ్చేరీలో దక్షిణ భారత విశ్వ విద్యాలయాల వాలీబాల్ పోటీల్లో సత్తాచాటారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం జట్టుతో జరిగిన పోటీలో సాధించిన విజయంలో కీలక పాత్ర పోషించారు. ఉన్నత చదువులు చదివి క్రీడల్లో రాణిస్తూ పీడీగా ఎదగడమే తనలక్ష్యమని పి.లక్ష్మణ్ తెలిపారు. ఫుట్‌బాల్ కోచ్‌గా ఎదగాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు రవీందర్ పేర్కొన్నారు.

## వాలీబాల్ ఆటలో వీరు మేటి

నిర్మల్ జిల్లా పెంబికి చెందిన ధరంసోత్ అర్జున్, ఖానాపూర్ మండలం గోసంపల్లికి చెందిన గుగ్లావత్ నవీన్‌లు వాలీబాల్ ఆటలో మెరుస్తున్నారు. కళాశాల స్థాయిలో ప్రతిభ కనబరుస్తున్నారు. ఇటీవల చెన్నైలో జరిగిన దక్షిణ భారత విశ్వవిద్యాలయ జాతీయ స్థాయి వాలీబాల్ పోటీల్లో కాకతీయ విశ్వవిదాలయం తరఫున ప్రాతినిధ్యం వహించి తమ జట్టు గెలుపులో ప్రముఖ పాత్ర వహించారు. వీరు స్ట్రైకర్‌గా (బంతిని ఎదుటి వారి కోర్టులో బలంగా కొట్టడంలో) మేటి. బెంగళూరు, కర్నాటక విశ్వవిద్యాలయాలపై స్ట్రైకర్ షాట్లతో ఎదుటి జట్టుకు దడ పుట్టించి విజయాన్ని సొంతం చేసుకున్నారు.

## కృషికి దక్కిన ఫలితమిది

**- దాసరపు సందీప్, పీడీ**

చదువుతో పాటు విద్యార్థులకు క్రీడల్లో ప్రత్యేక శిక్షణ అందించాం. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 22 కళాశాలల విద్యార్థులతో పోటీపడి మా విద్యార్థులు రాణించడానికి మేం చేసిన కృషికి ఫలితమిది. మా కళాశాల నుంచి ఏడుగురు విద్యార్థులు జాతీయస్థాయి పోటీల్లో రాణించడం గర్వంగా భావిస్తున్నాం. కళాశాలల్లో త్వరలోనే వ్యాయామశాల ఏర్పాటుకు అధికారులు కృషి చేస్తుండటం మరింత కలిసివచ్చే అంశం. భవిష్యత్తులో జాతీయస్థాయిలో మరిన్ని పతకాలు సాధించేలా విద్యార్థులను తీర్చి దిద్దుతాం.

## హాకీ కిరణం సూర్యారావు

ఇంద్రవెల్లి మండలం జాలంతాండ-కొలాంగూడ గ్రామానికి చెందిన సూర్యారావు హాకీలో తనదైన ఆటతీరుతో మెరుస్తున్నాడు. ఇటీవల గుంటూరులోని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో జరిగిన దక్షిణ భారత జాతీయ స్థాయి హాకీ పోటీల్లో తమ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. హాకీలో ఉత్తమ క్రీడాకారునిగా ఎదిగి భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించడమే లక్ష్యంగా పెట్టుకున్నాడు.

## సమష్టి కృషితోనే విద్యార్థుల రాణింపు

**- డా.శ్రీనివాస్ స్వామి, ప్రిన్సిపల్**

గురుకులాల కార్యదర్శి ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ ప్రోత్సాహం, ఉన్నతాధికారుల సలహాలు, సూచనలతో విద్యార్థులను చదువుతో పాటు క్రీడల్లో తీర్చి దిద్దుతున్నాం. ప్రభుత్వం తరఫున విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తుండటంతో మరింత ఉత్సాహంతో క్రీడల్లో రాణిస్తున్నారు. త్వరలో జరిగే గురుకులాల డిగ్రీ స్థాయి క్రీడాపోటీల్లో మా కళాశాల విద్యార్థులు రాణించేందుకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నాం.

ఈనాడు
epaper.eenadu.net

## ఖేలో ఇండియా ఖోఖో క్రీడాకారుడికి నజరానా



ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ చేతుల మీదుగా చెక్కు అందుకుంటున్న ప్రశాంత్

ఆదిలాబాద్ క్రీడావిభాగం, న్యూస్‌టుడే : జాతీయస్థాయి ఖేలో ఇండియా ఖోఖో ఛాంపియన్‌షిప్ పోటీల్లో తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించడమే కాకుండా మూడు పతకాలు సాధించిన మడావి ప్రశాంత్‌కు ప్రోత్సాహకంగా గురుకులం నజరానా అందజేసింది. మంగళవారం హైదరాబాద్‌లో గురుకుల విద్యాసంస్థల కార్యదర్శి ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ చేతుల మీదుగా రూ.50వేల చెక్కు, బహుమతి అందుకున్నారు. ఈయన ఆదిలాబాద్‌లోని టీటీడబ్ల్యూఆర్‌డీసీలో డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతున్నారు. పీడీ శ్రీనివాస్, పీఈటీ ప్రతాప్, సత్యం, రంజిత్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్‌స్వామి, పీడీ సందీప్ తదితరులు అభినందనలు తెలిపారు.

Date : 27/01/2021 EditionName : TELANGANA ( ADILABAD ) PageNo :

ఈనాడు
epaper.eenadu.net

## విద్యార్థులకు సన్మానం

శాంతినగర్, న్యూస్‌టుడే : గిరిజన గురుకుల కళాశాలల్లో చదివిన విద్యార్థులు ఉన్నతంగా ఎదిగి తోటివారికి ఆదర్శంగా నిలువాలని పుర అధ్యక్షుడు జోగు ప్రేమేందర్ సూచించారు. జిల్లా కేంద్రంలోని గిరిజన గురుకుల బాలుర డిగ్రీ కళాశాలలో చదివి దేశంలోని కేంద్ర విశ్వ విద్యాలయాల్లో పీజీ చదివేందుకు సీటు సాధించిన విద్యార్థుల సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బుధవారం జిల్లా కేంద్రంలోని స్థానిక కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన విద్యార్థులను సన్మానించారు. డిగ్రీ కళాశాలలో చదివి 18 మంది విద్యార్థులు దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఉన్న కేంద్ర విశ్వ విద్యాలయాల్లో పీజీ సీట్లు సాధించడం అభినందనీయమన్నారు. కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసస్వామి, జిల్లా గిరిజన క్రీడల అభివృద్ధి అధికారి కోరెడ్డి పార్థసారధి, కౌన్సిలర్లు సతీష్, గణేష్, నర్సింగ్, విషు, కళాశాల అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులతో పుర అధ్యక్షుడు జోగు ప్రేమేందర్, అతిథులు, అధ్యాపకులు

Date : 21/01/2021 EditionName : TELANGANA ( ADILABAD ) PageNo :

# ఖేలో ఇండియా ఖోఖో క్రీడాకారుడికి నజరానా

**ఆదిలాబాద్ క్రీడావిభాగం, న్యూస్‌టుడే :** జాతీయస్థాయి ఖేలో ఇండియా ఖోఖో ఛాంపియన్‌షిప్ పోటీల్లో తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించడమే కాకుండా మూడు పతకాలు సాధించిన మడావి ప్రశాంత్‌కు ప్రోత్సాహకంగా గురుకులం నజరానా అందజేసింది. మంగళవారం హైదరాబాద్‌లో గురుకుల విద్యాసంస్థల కార్యదర్శి ఆర్. ఎస్. ప్రవీణ్‌కుమార్ చేతుల మీదుగా రూ. 50వేల చెక్కు, బహుమతి అందుకున్నారు. ఈయన ఆదిలాబాద్‌లోని టీటీడబ్ల్యూఆర్‌డీసీలో డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతున్నారు. పీడీ శ్రీనివాస్, పీఈటీ ప్రతాప్, సత్యం, రంజిత్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్‌స్వామి, పీడీ సందీప్ తదితరులు అభినందనలు తెలిపారు.



**ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ చేతుల మీదుగా చెక్కు అందుకుంటున్న ప్రశాంత్**

27-Jan-21 | Page 01



# Criteria 7 - Institutional Values and BestPractices






ఈనాడు
epaper.eenadu.net

ఈనాడు

# విదేశీయానం..

శాంతినగర్ (ఆదిలాబాద్), న్యూస్‌టుడే

వారంతా గిరి విద్యార్థులు. అభివృద్ధిలో వెనుకబడిన వీరు.. చదువు, క్రీడలు, కళల్లో ముందున్నారు. వారి ప్రతిభ విదేశీయానం చేసేలా చేసింది. కొత్త ప్రపంచాన్ని పరిచయం చేసింది. చదువుకుంటుండగానే విదేశీయానం చేసే అవకాశం దక్కించుకున్నారు. చైనా, ఈజిప్టు దేశాలకు వెళ్లి అక్కడి విద్యా విధానం, స్థితిగతులను అధ్యయనం చేయడంతో పాటు పర్యాటక ప్రాంతాలను సందర్శించి విజ్ఞానాన్ని పొందారు. మర్చిపోలేని అనుభూతిని వెంట తీసుకొచ్చారు. ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నలుగురు విద్యార్థులు విదేశీ పర్యటనతో కలిగిన ఉపయోగం, పొందిన విజ్ఞానంపై 'న్యూస్‌టుడే' కథనం.

- చైనా, ఈజిప్టులో పర్యటించిన గిరి విద్యార్థులు
- అక్కడి విద్య.. స్థితిగతులపై అధ్యయనం

ఈజిప్టు ఎయిర్‌పోర్టులో బృందంతో గిరిజన విద్యార్థులు టేకం సాయికిరణ్, కుర్సెంగ సురేందర్

## విద్యలో ఈజిప్టు కన్నా ముందున్నాం

విద్యలో మనం ఈజిప్టు కన్నా ముందున్నామని ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిజన గురుకుల బాలికల కళాశాలలో డిగ్రీ రెండో సంవత్సరం చదువుతున్న టేకం సాయికిరణ్, కుర్సెంగ సురేందర్‌లు పేర్కొన్నారు. అక్కడి విద్యార్థులకు బోధించడంతో పాటు విద్యావిధానంపై అధ్యయనం చేశామన్నారు. ఆంగ్లం మాట్లాడటంలో వారు తడబడటాన్ని గ్రహించాం. అక్కడి ఆచార వ్యవహారాలను ప్రత్యక్షంగా చూడటంతో పాటు మన దేశ సంస్కృతి, సంప్రదాయాలను ప్రదర్శించామన్నారు. గొప్ప నాగరికత కలిగిన ఈజిప్టు దేశంలోని గాజా పిరమిడ్స్, కైరో మ్యూజియం, నైలూనది, ఎర్రసముద్రం, అలెగ్జాండ్రియా బీచ్ వంటి పర్యాటక ప్రాంతాలను ప్రత్యక్షంగా వీక్షించడం జీవితంలో మర్చిపోలేమన్నారు. భవిష్యత్తులో ఐఏఎస్ సాధించి ప్రజలకు సేవలందిస్తామని చెప్పారు.

భారతీయ సంప్రదాయ ప్రదర్శనలో గిరి విద్యార్థులు టేకం సాయికిరణ్, కుర్సెంగ సురేందర్

సాయికిరణ్, సురేందర్

### అధ్యయనం చేసేందుకు పర్యటన

రాష్ట్రవ్యాప్తంగా గిరిజన గురుకుల డిగ్రీ కళాశాలల్లో చదువుతూ వివిధ రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 22 మంది విద్యార్థులను విదేశీయానానికి ఎంపిక చేశారు. ఇంటర్నేషనల్ ఇంటర్న్‌షిప్ పేరిట గిరిజన గురుకుల సమాఖ్య ఆధ్వర్యంలో వీరిని ఎంపిక చేసి చైనా, ఈజిప్టు, టర్కీ, ఇండోనేషియా, మొరాకో దేశాలకు పంపించారు. ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా నుంచి నలుగురు విద్యార్థులున్నారు. ఇందులో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిజన గురుకుల బాలుర డిగ్రీ కళాశాలలో నుంచి ఇద్దరు, మహిళల్లో ఉట్నూరు నుంచి ఒకరు, ఆసిఫాబాద్ నుంచి మరొకరు ఉన్నారు. జులై మొదటివారంలో ఈజిప్టు, చైనాలకు పయనమైన విద్యార్థులు 45 రోజుల పాటు అక్కడే ఉండి

## సాంకేతిక విద్యా విధానం బాగుంది

చదువులో ఉత్తమ ప్రతిభ కనబర్చి చైనా దేశంలో పర్యటించారు ఉట్నూరులోని గిరిజన గురుకుల బాలికల కళాశాలలో ఎంపీసీఎస్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని ఆకుల మమత. అక్కడి అనుభవాలను వివరించారు. వయసుతో సంబంధం లేకుండా చైనా విద్యావిధానం ఉంటుందన్నారు. అక్కడి వారు సాంకేతికతపై దృష్టిసారించి ఉపాధి మార్గాలు ఎంచుకుంటారు. మాంసాహార వేపుడు భోజనాలు ఎక్కువగా స్వీకరిస్తారని చెప్పారు. వారు ఇంగ్లిష్ మాట్లాడే ఉచ్చారణ మనం మాట్లాడే దానికి భిన్నంగా ఉంటుందన్నారు. అనువాదకుల సహాయంతో అక్కడి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించామన్నారు. చైనా స్థితిగతులను అధ్యయనం చేయడం, మ్యూజియం, సముద్రం, పర్యాటక ప్రాంతాలను చూడటం గొప్ప అనుభూతిని మిగిల్చిందన్నారు. భవిష్యత్తులో విదేశాల్లో ఉన్నత చదువులు చదివేందుకు ధైర్యం వచ్చింది. భవిష్యత్తులో ఐపీఎస్ చదివి దేశ ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తానన్నారు.

Date : 20/11/2019 EditionName : TELANGANA( ADILABAD ) PageNo : Page 06-07